

# వాసవియన్ గోల్డెన్‌స్టార్ కెసిజిఎఫ్ పి.సుదర్శన్ B.Sc.L.L.B

అంతర్జాతీయ అధ్యక్షులు

## పరిచయం

వాసవీక్లబ్ ఇంటర్నేషనల్‌లో చరిత్రను సృష్టిస్తున్న మన పాత సుదర్శన్ గారు దశాబ్దిన్నరగా ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్‌గా నిరాటంకంగా సేవలు అందించిన ఏకైక వ్యక్తి. రెండు దశాబ్దాల నుంచి వాసవి క్లబ్స్‌కి సేవలు అందిస్తున్న వాసవియన్ పాత సుదర్శన్ సేవలకు గుర్తింపుగా అంతర్జాతీయ కార్యదర్శి పదవికి 2020 ఎంపికయ్యారు.

1997లో వాసవి క్లబ్స్‌లోకి ప్రవేశించిన వాసవియన్ సుదర్శన్ రెండు దశాబ్దాల నుంచి నిరంతరాయంగా సేవలు అందిస్తున్నారు. వాసవి క్లబ్స్‌లోకి చార్టర్ సెక్రటరీగా ప్రవేశించి అంచెలంచలుగా ఎదిగి 2019లో అంతర్జాతీయ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ స్థాయి వరకు ఎదిగారు. వాసవి క్లబ్ బోధన్‌లో చార్టర్ సెక్రటరీగా పదవీ బాధ్యతలు చేపట్టిన 1997లోనే వాసవియన్ సాలికె ప్రకాశరావు గవర్నర్‌గా ఉన్నపుడు కొత్త క్లబ్బులు ప్రారంభించడంలో రికార్డుతో ఆ ఏడాది మన సంస్థలో మొట్ట మొదటి స్వర్ణపతకం పొందారు. వాసవి క్లబ్బులలో బంగారు పతకం బహూకరించడం అదే ప్రథమం. అలాగే మరో ఆరేళ్ళకు తాను గవర్నరుగా ఉన్నప్పుడు మహారాష్ట్రలో 30 కొత్త క్లబ్బులు ప్రారంభించి అందరి దృష్టిని ఆకర్షించారు.

1996-97లో క్లబ్ సెక్రటరీ ఆ తర్వాత<br>
క్లబ్ ప్రెసిడెంట్ - క్లబ్ జోన్ ఛైర్ పర్సన్<br>
డిప్యూటీ గవర్నర్<br>
వి103ఎ జిల్లా చార్టర్ గవర్నర్<br>
ఐ.ఇ.సి. ఆఫీసర్‌గా అన్ని పదవులను<br>
ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ స్థాయి వరకు<br>
వివిధ హోదాలలో సేవలు అందించారు. గత 14 సంవత్సరాలుగా నిరంతరాయంగా ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్‌గా సేవలు అందించడంలో రికార్డు సాధించారు.

వృత్తిరీత్యా వాసవియన్ పాత సుదర్శన్ వాణిజ్య పన్నుల శాఖలో అధికారి. 33 ఏళ్ళ పాటు రాష్ట్ర ప్రభుత్వ విభాగంలో సమర్థవంతమైన అధికారిగా సేవలు అందించి ప్రభుత్వ సేవల్లో బెస్ట్ అడ్మినిస్ట్రేటర్‌గా పురస్కారం పొందారు. ఒక పక్క ప్రభుత్వ సర్వీసులో ఉంటూ మరో పక్క సమాజ సేవా కార్యక్రమాలలో విరివిగా పాల్గొనేవారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి పాత సుదర్శన్ సాహితీ రంగాల్లో కూడా కృషి చేసినారు. తెలుగులో వచన కవితా సంకళనం **"X-Ray"** పుస్తకాన్ని ప్రచురించినారు. దీనికి తెలుగు వచన కవితా పితామహుడు శ్రీశ్రీ గారు ముందుమాట వ్రాసినారు. తెలుగు సినీ రచయిత డా॥సి.నారాయణరెడ్డి గారు పుస్తక సమీక్షగావించినారు,

అంతే కాకుండా పత్రీకా రంగంలో కూడా ప్రవేశము కల్గియున్నారు. “ఆంధ్రప్రభ”, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ దిన పత్రికలకు పాత్రికేయునిగా అద్భుతాలను సృష్టించారు. వీరు వివిధ సంస్థలలో చేసిన సేవా కార్యక్రమాలకు “మదర్ థెరిసా” అవార్డును పొందిన ఘనత వీరికే దక్కింది. అంతేకాకుండా **LIONS, JCI** మొదలగు అంతర్జాతీయ సంస్థలలో పనిచేసి ఎన్నో అవార్డులు రివార్డుల, బంగారు పథకాలను అందుకొన్నారు.

వాసవియన్ సుదర్శన్ అర్ధాంగి వాసవియన్ సుకన్య. ఈ దంపతులకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు. కుమారుడు రోహిత్ బి.టెక్, ఎం.బి.ఏ. చేసి ముంబయిలో రిలయన్స్ ప్రాజెక్ట్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. పెద్ద కుమార్తె రుతుజ అమెరికాలో స్థిరపడ్డారు. రెండో కుమార్తె నేహ హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా ఇన్ఫోసిస్‌లో పనిచేస్తున్నారు.

సౌమ్యుడు, సహనశీలి, నిగర్వి, అందరి హృదయాలలో స్థానాన్ని సంపాదించుకున్న ఏకైక వ్యక్తిగా అందరికి సుపరిచితుడు. మోముపై చిరునవ్వు ఎల్లప్పుడు నాట్యం చేస్తుంది. నిబద్దత, క్రమశిక్షణ ఇతని ఆభరణాలు. ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా ఉంటూ బంధాలకు, అనుబంధాలకు C/o. అడ్రస్ మన సుదర్శన్ గారు సంతోషంగా వుంటూ అందరు సంతోషంగా వుండాలనే తపన కల్గిన వ్యక్తి, మన సంస్థకు తనకు తాను అంకితమై అచంచల ధృడ సంకల్పంతో అందరి మన్నలను పొందుతూ వివాదరహితుడుగా అందరి మన్నలను పొంది 2022 సం॥నకు ఏకగ్రీవంగా అంతర్జాతీయ అధ్యక్షునిగా ఎన్నికై చరిత్ర తలుపులు తెరిచిన మన ప్రియమైన మార్గదర్శి కొత్త ఆలోచనలను నాంది వేసిన మన అందరివాడు పాత సుదర్శన్.